# ధనమూలమిదం జగత్

కూనపులి వేంకటాచలపతి శర్మ, Flushing, NY

'ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి: అమ్మలారా, అయ్యలారా, యీ మాట విన్నారా? 'ధనమూలమిదం జగత్'. ఔరారా! ఏమి యీ ధైర్యము, ఏమి మాట! దీనికర్థం తెలుసా? యీ ప్రపంచానికి మూలం డబ్బు అని. ఇది నిజమేనా? ధనములేకపోతే జగత్తు లేదా? యీ మాట అనడానికి ఎంత సాహసం కావలెను, డబ్బంటే అంత దురభిమానమా? అసలు, యీ మాటలు ఎవరన్నారు? ఎప్పుడన్నారు? ఏ సందర్భంలో అన్నారు? సంస్కృతంలో అన్నట్లు తెలుస్తున్నదికదా! కానీ ఎప్పుడన్నారో తెలీదు, ఎవరన్నారో తెలీదు. కానీ, బహుళ ప్రచారం చెందింది.'

నేను యీ మధ్యనే ఇండియాలో ఎండల బాధనుండి తప్పించుకుందామని న్యూయార్క్ వచ్చాను. మా అబ్బాయి యిక్కడ వైద్యవృత్తిలో వున్నాడు. కొత్తగా వచ్చిన నన్ను, మా అబ్బాయి ఒకరోజున Jones Beach కి తీసుకవెళ్ళాడు. అక్కడచూసిన దృశ్యాలను ఏవగించుకుంటూ రాత్రి పడుకున్నాను. నిద్ర పట్టింది. ఓ కల వచ్చింది. ఆ కలలో నేను Jones Beach లో వున్నాను. కొంతదూరంలో కొంతమంది నిలబడివున్నారు. తెలుగు మాటలు వినబడితే అటు వెళ్ళాను. ఒక వ్యక్తి యి పైమాటలు చెబుతున్నాడు. ఆయనెవరని నా ప్రక్కనున్న ఒక వ్యక్తిని అడిగాను. 'జంఘాలశాస్త్రి' అని చెప్పాడు. ఆహా! పానుగంటి లక్ష్మీనరశింహారావుపంతులుగారు వ్రాసిన సాక్షి సంపుటాలలోని జంఘాల శాస్త్రి ఉపన్యాసాలను చదివాను గాని, వినలేదు. అట్టి అదృష్టం నాకు వచ్చిన కలలో కలిగింది. భారతదేశంలో తీర్థయాత్రలు చేయలేదనే కొఱత అమెరికాయాత్రలో జంఘాలశాస్త్రి ఉపన్యాసాన్ని యధాతథంగా వివరిస్తున్నాను.

'సంస్కృతం భాషలన్నిటికీ తల్లి. అందువల్ల అన్నిభాషలవారూ అన్నిదేశాలవారూ యీమాటను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు. ఇటువంటి మాటు అనటం ఒక్క కవికే చెల్లును. భాషా పాండిత్యం తనకున్నదనీ, కవిత్వము చెప్పట తనకు తెలుసుననీ ఏమైనా చెప్పవచ్చునా? నిరంకుశా: కవయ: అన్న సూక్తి సార్థకమైనది. కత్తికున్న శక్తికంటె కలముకున్న శక్తి యెక్కువకదా! ఓ అజ్ఞాతకవీ! ఎంతసాహసం చేశావు? ప్రపంచానికి శ్రేయస్సును కలిగించేది కావ్యము. అట్టి కావ్యాలను రచించేవారు కవులు. అంటే ప్రపంచానికి శ్రేయస్సును కలిగించేవారు కవులు. వారు రచించే కావ్యాలు, వాక్యాలు, వాక్కు చేతను, అర్థముచేతను దోషములు లేకుండా వుండాలి. (తత్, అదోషౌ, పరికృతౌచ వాగర్థౌ) 'రవి కాంచనిచో కవి కాంచునేగదా' అనే మాటను దుర్వినియోగం చేశావు. నీ సొంతతెలివిని ఉపయోగించావు. ఓ అజ్ఞాతకవీ! నీకు తెలుసుకదా, వేదమార్గాన్ని అనుసరించి, పురుషార్థములు, అంటే మానవజీవితానికి ప్రయోజనములు నాలుగు. అవి ధర్మ, అర్థ (ధనము), కామ, మోక్షములు. వేదదృష్టిలో మొట్టమొదటిది ధర్మము. రెండవది డబ్బు. మూడవది కోరిక. నాలుగవది మోక్షము. ఓ అజ్ఞాతకవీ! అట్టి వేదధర్మాన్ని ధిక్కరించి స్వతంత్రమైన వాక్యాన్ని పలికావు. క్రమంగా సాగల్సిన జీవితమార్గాన్ని తల్లక్రిందులుచేశావు. ఆకర్షణీయమైన నీ మాట నమ్మి, ధనసంపాదనే మొట్టమొదటిదానినిగా పరిగణించి చేయరాని పనులోను చేస్తున్న ప్రజలను చూడు. వారుపడే కష్టాలను చూడు. నీ కళ్ళుతెరు. నీ కవిత్వాన్ని సరిదిద్దుకో. ప్రజలను సక్రమమార్గంలో నడిపించు.'

'అమ్మయ్యలారా! నేను డబ్బుకు వ్యతిరేకిని కాను.'

ఎవరో అరుస్తున్నారు. 'అమ్మయ్యలారా — ఏం భాషయ్యా నీది?'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు. 'అమ్మలారా, అయ్యలారా, నేను మాట్లాడేది అచ్చమైన తెలుగుభాష. అప్పుడప్పుడు మనం అంటాం, గుర్తు తెచ్చుకోండి. ఏమని? 'అమ్మయ్య' అని. దాని అర్థం ఏమిటి? తల్లిదండ్రులను స్మరణ చేయటమేకదా! ఇక్కడ నేను బహువచనంలో మిమ్ములనందరినీ సంబోధించాను. అంతే.'

ఇంకెవరో అంటున్నారు. 'దోవతప్పక. అసలు విషయానికిరా.'

జంఘాలశాస్త్రి అంటున్నాడు. 'వయస్సులో వున్నవారే దోవతప్పుతున్నారు. వయసు మళ్ళినవాడిని. తప్పుపట్టకండి.'

'డబ్బుతో అన్నీ సాధించలేము. కొన్నటిని మాత్రమే సాధిస్తాం. దురదృష్టవశాత్తు యీ రోజున డబ్బు సంపాదించటమే ప్రధానంగా సాగుతోంది. నేను అమెరికాలో ఎక్కడకు వెళ్ళినా 'గిళిహోయ ళి, హో్ర్రుయశ' అనే మాటే వినిపిస్తోంది. ఈ మాట వినీ, వినీ, నాచెవులు చిల్లులు పడుతున్నాయి. ఒక్క యాభై సంవత్సరాల వెనుకకు వెళ్ళి భారతదేశంలో గ్రామజీవనం చూడండి.'

'గ్రామాలలో వైద్యులుండేవారు. రోగం చిన్నదైనా, పెద్దదైనా ముందు వైద్యం చేసేవారు. డబ్బు తరువాత. ఈ చికిత్సకు యింత రుసుము అని పట్టికలు లేవు. 'వైద్యో నారాయణో హరి:' అనే సూక్తిని అక్షరాలా ఆచరించారు. ప్రాణదానంచేసే వైద్యుని సేవలను డబ్బుతో వెలకట్టగలమా? సమాజంలో వారికి ఉన్నతస్థానం ఉండేది. వారి జీవనంలో అన్ని సదుపాయాలనూ పొందారు.'

'ఇక ఉపాధ్యాయులను చూడండి. విద్యాబోధనయే వారి లక్ష్యం. ఆనాటి ఉపాధ్యాయులవద్ద విద్యనేర్చినవారు, యీనాడు ఎంతో ఉన్నతపదవులలో ఉన్నారు. విద్యాబోధనకు వెలకట్టగలమా! 'గురుస్సాక్షాత్ పరబ్రహ్మ' అనే వాక్యం సార్థకమైంది.'

'ఇక న్యాయస్థానాలను పరికించండి. ఆనాటి న్యాయానికి ధరవరలు లేవు. వాదప్రతివాదులకు, న్యాయం, న్యాయబద్ధంగా పంచబడేది. ధనవంతులకూ, పేదవారికీ, తరతమన్యాయాలు లేవు. డబ్బుతో న్యాయాన్ని తూచలేదు. న్యాయవాదుల పిడిగుద్దుల చప్పుళ్ళకు, ఆనాడు న్యాయం భయపడలేదు. ఆనాటి న్యాయదేవత కళ్ళకు గంతలు లేవు.'

'ఇక పురోహితుల వద్దకు రండి. ఆమాటకే, వారు అర్థాన్ని కలుగజేశారు. వారు చేయించే ధర్మకార్యాలకు గాని, పూజాకార్యక్రమాలకు గానీ, రుసుములు నిర్ణయింపబడలేదు. బేరములు లేవు. వారిచేతలు ధర్మప్రధానమేగాని, అర్థ (ధన) ప్రధానము కాలేదు. వారికి సమాజంలో గౌరవస్థానముండేది. వారికే యిబ్బంది లేకుండా సమాజం శ్రద్ధ తీసుకునేది.'

అనర్గళంగా సాగే ఉపన్యాసం మధ్యలో ఎవరో అరుస్తున్నారు.

'చాల్లేవయ్యా, నీ పాతచింతకాయపచ్చడి కబుర్లు. నువ్వు యిక్కడకు ఎందుకు వచ్చినట్లు? నీకు డబ్బు అక్కరలేదా? ఎదుటివారిని విమర్శించటమేనా నీపని.'

జంఘాలశాస్త్రి గొంతెత్తి బిగ్గరగా చెబుతున్నాడు.

'నేను యీనాటి వైద్యులను గురించిగాని, ఉపాధ్యాయులను గురించిగాని, న్యాయవాదులను గురించిగాని, పురోహితులను గురించిగాని విమర్శించుటలేదు. నన్ను తప్పుగా అర్థంచేసుకోవద్దు. ఆనాడైనా, యీనాడైనా లక్ష్యం ఒక్కటే. అనుసరించే విధానం మార్చినా ఫరవాలేదు. కాని లక్ష్యం చెడనియ్యకండి. దేశకాలపరిస్థితులను అనుసరించి మీ వృత్తులకు న్యాయం చెయ్యండి. మీరు జీవించండి. ఎదుటివారి జీవనానికి సహాయం చెయ్యండి. లక్ష్యాలను చిత్తశుద్ధితో పాటించండి. లక్ష్యసాధనకోసం ఒక్కొక్కప్పుడు మనవిధానాలను మార్చవలసివస్తుంది. ఫరవాలేదు. కానీ, విధానాలకోసం లక్ష్యాలను త్యాగం చెయ్యకండి. నాకు తెలిసిన ఒక పెద్దమనిషికి ఒక నియమం ఉండేది. తను లంచం యివ్వడు. పుచ్చుకోడు. ఆహా! ఎంతటి ఉదాత్తపురుషుడు! ఎంతటి సంస్కారము! ఒకసారి తన పనికోసం, ఆయన ఎవరికో లంచం యివ్వకతప్పలేదు. కాని నియమం అడ్డువచ్చింది. తను తనచేతులతో లంచం యిస్తే నియమం తప్పుతుంది. అందుకని నన్ను పిలిచాడు. సంగతి నాకు చెప్పి, నాకు యాభై రూపాయలిస్తానన్నాడు. దేనికి? తను యివ్వవలసిన లంచం డబ్బును నేను యివ్వాలిట! నేనడిగాను. ఏమండీ, లంచం నేనిచ్చినా, డబ్బుమీదేకదండీ, అని. ఆయన 'నా చేతులతో

యిస్తేకదా, నేను లంచం యిచ్చినట్లు' అని ఫక్కున నవ్వాడు. నేను భోరున ఏడ్చాను. చూశారా, యిట్టి విధానాలను అనుసరించి లక్ష్యాలను త్యాగం చెయ్యకండి. పాపం శమించుగాక.'

ఎవరో అరుస్తున్నారు. 'శాస్త్రుర్లూ, నీకు డాక్టర్లూ, టీచర్లూ, లాయర్లూ, పురోహితులు, వీళ్ళే దొరికారా? మిగతావారిని వదిలేశావేమిటి?'

జంఘాలశాస్త్రి అంటున్నాడు

'ఈ నలుగురే సమాజానికి పట్టుకొమ్మలు. ఎవ్వారి మనుగడ (జీవితము) పదుగురి మనుగడకు కారణభూతమో, వారి మనుగడయే మనుగడ. అట్టివారే వీరు. అందుకే వీరిని ఉదహరించాను. వీరంటే నాకు వల్లమాలిన గౌరవము. అందుకే వీరిని హెచ్చరించుట.'

ఇంకెవరో అంటున్నారు.

'శాస్త్రిగారూ, మీరు చెప్పిన 'ధనమూలమిదం జగత్' అన్న మాట విడిమాటకాదు. అది ఒక ప్రసిద్ధమైన శ్లోకంలోనిది. ఇందాకటినుంచి వింటున్నాను. ఊరికే ఊకదంపుడు దంపుతున్నారు.'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు.

'అయ్యా, ఆ శ్లోకం నాకు తెలుసు. మీ తెలివితేటలముందు నేను చిన్నవాడినే. ఆ శ్లోకం చెబుతాను. వినండి.

'వేదమూలమిదం బ్రాహ్మ్యం, భార్యామూలమిదం గృహం!
కృషిమూలమిదం ధాన్యం, ధనమూలమిదం జగత్!!'

ఈ శ్లోకంలో నాలుగు మాటలున్నాయి. మొదటి మూడుమాటలు ఆణిముత్యాలు. వాటికోవన ఈ నాలుగోమాట నిలబడలేకుండా వున్నది. మొదటిమాట – జ్ఞానానికి మూలం వేదాలు. ఎంతచక్కని మాట. ఇక రెండోది. ఇంటికి మూలం యిల్లాలు. అయ్యా, ఎంత సొగసైనమాట. సన్యాసికి కొంప ఎందుకు? గృహస్థుకే కదా గృహం కావాలి! ఇది సబబుగా ఉంది. ఇక మూడోమాట. కష్టపడితేగానీ ఫలితం దక్కదు. ఇది నూటికి నూరుపాళ్ళు యధార్థము. బహు భేషైనమాట. అయ్యా, ఇప్పుడు చెప్పండి – నాలుగోమాట. 'ధనమూలమిదం జగత్' గుర్రాల ప్రక్కన వేటినో నిలబెట్టినట్లుంది. అందుకే నా యీ గోల.'

ఇంకెవరో కేక పెడుతున్నారు.


'ఇప్పుడు దేవాలయాల్లోకూడా ధరవరలు పెట్టి రకరకాలరుసుములతో దేవుడిని కూడ హెచ్చుతగ్గులతో వెలకడుతున్నారు. వారినేమంటావు?'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు.

'అయ్యా, నేటి దేవాలయాలను గురించి చాలా చెప్పాల్సివుంది. వినండి.'

ఇంతలో దగ్గరలో ఏదో గొడవ జరిగి జనం పరుగెడుతున్నారు. ఉపన్యాసం వినేవారుకూడా పరుగులు తీస్తున్నారు. ఎవరో నామీద పడ్డారు. నేను క్రింద పడ్డాను. కల కరిగిపోయింది. మెలకువ వచ్చేసరికి నేను మంచం మీద నుండి క్రిందపడివున్నాను. దెబ్బలు తగలలేదు. అయినా మా అబ్బాయి వైద్యుడేకదా. ఇది జరిగి వారం రోజులయింది. జంఘాల శాస్త్రి తరువాత ఉపన్యాసం ఎలా చెప్పాడో వినాలనివుంది. అందుకోసం ప్రతిరోజు beach కి వెళ్ళివస్తున్నాను. నిద్రపోతున్నాను. మళ్ళీ కలవస్తే, జంఘాలశాస్త్రి ఉపన్యాసం వినవచ్చుకదా అని. కలలొస్తున్నాయి. కాని, కల్లలే మిగులుతున్నాయి. నిజంగా కల్లలేని కల వస్తే మళ్ళీ మీకు వివరిస్తాను. అంతవరకు సెలవు.***************

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్!




## GORGEOUS GEORGIA (TELUGU) GIRL WINS COVETED "MISS INDIA - USA 1994"




*Tall, elegant, beautiful* ***Sree Ratna Kancherla*** *(Ratna) of West Point, GA was crowned* ***"Miss India USA",*** *in a competition held Sunday, September 5, 1993 at the Westin Bonaventure Hotel in LA. The 5'8", 112 lbs bronze beauty had been named "Miss India Georgia" on August 1, 1993 in Jonesboro, GA. She will be contesting for* ***"Miss India Worldwide" in a contest set in New York City on November 26, 1993 (Pl. call India Festival Committee at (212) 594-9494, (718) 845-1153 to attend the contest.)***

*The grace and beauty of Ratna reflected in the evening gown and talent competition (Bharatanatyam - Best Talent Award) of the pageant. Ratna has studied Bharatanatyam for 8 years from Sujaya Dixit ( a disciple of guru Katu Mannar koil Mutta Kumar Pillai.) Her interests include dancing, modeling, playing sport, writing and "working with the people".*

*Ratna , an honor Senior at Brookstone High School in Columbus, OH , listed in Who's Who among American High School Students. She is the editor of the School Yr Bk and a writer, Pres. of Amnesty International, Exec. Comm. member of Jets Club, Secy. of Ecology Club etc.*

***Ratna*** *is the daughter of* ***Dr. and Mrs. Aruna Prasad Kancherla*** *who was the steering committee member of 8th TANA Conference.* ***TFAS congratulates the winner and wishes her many more successes in future.***